


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 9 మే 2025 పేజీలు 8

- పదిహేను నెలలుగా కాంగ్రెస్ సర్కార్ కొత్త పింఛన్‌ల ఊసే లేదు
- వితంతులు, ఒంటరి మహిళలు దివ్యంగులు కొత్త ఫించన్ కోసం ఎదురు చూపులు



# సన్నగిల్లుతున్న ఆశలు..!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భర్త చనిపోయి ఎలాంటి ఆధారం లేక వితంతువులు, పెద్ద వయసులో తోడెవరూ లేక , ఎలా బతకాలో తెలియక గోస పడుతున్న వృద్ధులు, వైకల్యంతో ఏ పనీ చేయలేక , వైద్యం కోసం డబ్బుల్లేక ఆగమైతున్న దివ్యాంగుల వేదన ఎలాగోలా బతుకు వెళ్లదీసేందుకు కనీసం ప్రభుత్వమిచ్చే పింఛన్ అయినా తోడ్పడుతుందనే ఆలోచన కొత్త ఫించన్ ల కోసం తిరగని ఆఫీసులు లేవు కలవని అధికారులు లేరు వేడుకోని రాజకీయ నాయకులు లేరు .. అయినా పింఛన్ రావడం లేదు ఎన్నోసార్లు దరఖాస్తులు చేసుకుంటూనే ఉన్నా ఫలితం ఉండటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేసి, తమను ఆదుకోవాలని వారంతా వేడుకుంటున్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకా లను అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ గ్యారంటీ పథకాల్లో ఒకటైన చేయూత పథకం కింద ఫింఛన్ లు సొమ్మును డబుల్ చేయడంతో పాటు కొత్తగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే అధికారంలోకి

మిగతా 2లో

## 16 న ప్రపంచ సుందరిమణులు
# పిల్లలమర్రి సందర్శన

- పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈనెల 16 న వివిధ దేశాలకు చెందిన ప్రపంచ సుందరీమణుల కంటెస్టెంట్స్ ఈనెల 16 వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ప్రముఖ పర్యాటక కేంద్రం పిల్లల మర్రి పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమష్టిగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర ఆదేశించారు. గురువారం పిల్లల మర్రిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో చేయు ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు సుమారు 750. సంవత్సరాల చరిత్ర గల, పిల్లల మర్రి మర్రి వృక్షం,అక్కడే ఉన్న పురావస్తు మ్యూజియం,మ్యూజియం పక్కన గల శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ను సందర్ధనున్నారు. పర్యాటక ప్రాంతం వద్ద స్వాగత ఏర్పాట్లు, సౌండ్ అండ్ లైటింగ్, ఏర్పాటు,

మిగతా 2లో

# లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

- 17వ తేదీ లోపు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** భూభారతి చట్టం కింద లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం, లైసెన్సు పొందే అవకాశంతో రెండు నెలల శిక్షణ, మే 17వ తేదీ లోపు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం కింద భూమి రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే/సబ్ డివిజన్ మ్యాప్ సమర్పించడం తప్పనిసరిగా మారుతున్నందున, అర్హత కలిగిన అభ్యర్థులు లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ శిక్షణకు ఈ నెల 17వ తేదీలోపు మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూమి సర్వే అంటే భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే ప్రతి దరఖాస్తుదారుడు సీఎస్ఎస్ఎల్ఆర్ ద్వారా తెలియజేయబడిన తేదీ నుండి సర్వే/సబ్ డివిజన్ మ్యాప్‌ను కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు. అయితే సర్వే, ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో అర్హత కలిగిన సర్వేయర్లు సరిపడా సంఖ్యలో లేనందున, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్స్ సర్వేయర్లను అర్హత ప్రాతిపదికన ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. లైసెన్సు సర్వేయర్ గా ఎంపికైన వారు నెలకు సుమారు 30 వేల రూపాయలకు పైగా ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. లైసెన్స్ సర్వేయర్ గా ఎంపికైన వారికి జిల్లా కేంద్రంలో ఈ నెల 26 నుండి జూలై 26 వరకు రెండు నెలల పాటు (50 పని దినాలలో) శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ ముగింపులో పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షలో థియరీ, ప్లాటింగ్ అండ్ ప్రాక్టికల్ అనే మూడు

మిగతా 2లో

# వనపర్తి నియోజకవర్గంలో తాగు, సాగు నీటికి ఇబ్బందులు రావద్దు

- కేఎల్ఐ పరిధిలోని డి5. డి8 కాల్వల ప్రతిష్టత. విస్తరణ కు అన్ని చర్యలు తీసుకోవాలి
- రిజర్వాయర్ల పటిష్టతకు రూ: 1323 కోట్లతో ప్రతిపాదనలు
- సాగునీటి శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గంలో తాగు మరియు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని డి 5. డీ 8. కాలువల పటిష్టత చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. నీటిపారుదల రంగం పటిష్టత పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సాధించి రూ : 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ల ఏర్పాటు, చెరువులు, చెక్ డ్యాములు, కెనాల్లా మరమ్మత్తుల పై దృష్టి సారించాలని సూచన నీటిపారుదల శాఖ అధికారుల రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే మేఘరెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు గురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ కె ఎల్ ఐ. డి 5, డి 8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు, డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్ సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సిఈ సత్యనారాయణ రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, డిసిఈ వెంకట్ రెడ్డి, ఈఈలు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, డీఈలు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్ కిరణ్ కుమార్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 మే 2025

## కాంగ్రెస్ సర్కార్‌పై సన్నగిల్లుతున్న ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, పట్టణ సభల ద్వారా ఆరు గ్యారంటీ పథకాల కింద ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది అందులో భాగంగా చేయూత పథకం కింద దివ్యాంగుల పింఛన్ కోసం జిల్లాలో కొన్ని వెయిల మంది పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పదిహేను నెలలు కావస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు కొత్తపింఛన్‌లు మంజూరు చేయలేదు . ఉన్న పింఛన్ దారులకు దివ్యాంగులకు నెలకు 6 వేలు , ఇతరులకు 4 వేల రూపాయలు ఇస్తామన్న ప్రభుత్వం అమలు చేయలేదు. కొత్త పింఛన్ల కోసం అనేక మంది జాతీయ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత ప్రభుత్వ హయాం లో ఐదేళ్లలో 2022 లో ఒకసారి మాత్రమే జిల్లాలో కొత్త వారికి పింఛన్లు మంజూరు చేశారు . అప్పటి నుంచి కొత్త పింఛన్లు ఇచ్చిన దాఖలాలు కనబడడంలేదు. ఫించన్‌ల మంజూరు విషయంలో ప్రభుత్వం పై విమర్శలు వస్తున్నాయి. తాజాగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖాధికారులు వృద్ధాప్య పింఛన్ దారులు మరణిస్తే, వారి కుటుంబంలో భార్యకు గానీ, భర్తకు గానీ లేదా అర్హులైన ఇతరులకు వెంటనే ఫించన్ మంజూరు చేయాలని ఆదేశించింది. కొత్త పింఛన్‌లకు దరఖాస్తు చేసుకునే ఆసరా పోర్టల్ 2022 ఆగస్టు నుంచి అందుబాటులో లేకుండా పోయింది. గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ సర్కారు అధికారంలో వచ్చిన 15 నెలలు కలిపిసుమారు మూడున్నరేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజాపాలనలోతీసుకున్న దరఖాస్తులు, ఇతర రూపాల్లో వచ్చిన వినతులు కలిపి కొత్త పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులు లక్ష వరకు ఉన్నట్టు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దరఖాస్తు చేసుకున్న అందరికీ కాకపోయినా అర్హతలు , మార్గదర్శకాలకు అనుగుణంగా వడపోసి కనీసం కొంత మందికైనా కొత్త పింఛన్లు ఇవ్వాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నా అధికారులున్నట్లు తెలుస్తోంది.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల మేజర్ న్యూస్:** లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారామాత్రమేదరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9849081489, 732634404, 9441947339లకు సంప్రదించాలన్నారు.

## పిల్లల మర్రి సందర్శన

(మొదటిపేజీ తరువాయి)

తగినంత వెలుతురు, పటిష్ట భద్రత, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్ల నిర్వహణకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అదనపు ఎస్.పి.రాములు ,డి.ఎస్.పి. వేంకటేశ్వర్లు, డి.ఎఫ్.ఓ సత్యనారాయణ, డిఆర్‌డిఓ నరసింహులు, నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో నవీన్, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఏపీలో పత్రికా స్వేచ్ఛపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని పలువురు జర్నలిస్టులు అన్నారు. గురువారం అచ్చంపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో సాక్షి మీడియాపై కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ అచ్చంపేట ప్రెస్‌క్లబ్, వివిధ జర్నలిస్టు యూనియన్ నాయకులు, స్థానిక జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఏపీ ప్రభుత్వం, అక్కడి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లో పోలీసులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సోదాలు చేయడం సరైంది కాదన్నారు. సాక్షి మీడియాపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పత్రికా ఎడిటర్‌పై ఇలాంటి చర్యలకు పాల్పడటం సరైంది కాదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి జర్నలిస్టులు బండారు శ్రీనివాస్, రేసోజు సాయిబాబు, సీనియర్ జర్నలిస్టులు దూమర్ల భాస్కర్, కాలూరి శ్రీనివాసులు, సేవకుల శేఖర్, పదిర బాల్‌రాజు, రమేష్. షఫి, వెంకటేష్, వెంకటయ్య, ప్రభాకర్, నారాయణరావు, సుధాకర్, మురళి, రాములు, రాఘువేందర్, తాహేర్, రమేష్, కుమార్, శివ, రాజశేఖర్, సహజానందం, భరత్, నరేందర్, ఈశ్వర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం తనిఖీల పేరుతో జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి

### - సంఘటనను ఖండిస్తూ జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వనపర్తి జిల్లా జర్నలిస్టులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అమానుషంగా దాడులు చేయటాన్ని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి ప్రెస్ క్లబ్ (కమిటీ) ఆధ్వర్యంలో ఈ విషయమై గురువారం స్థానిక కలెక్టరేట్లో విలేకరులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు పత్రికా స్వేచ్ఛను కాల రాసేందుకు ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రెస్ క్లబ్ నాయకులు తప్పు పట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పున రావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చర్యపై న్యాయ వ్యవస్థ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించాలని కోరారు. తనిఖీల పేరుతో వ్యక్తిగతమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా ప్రెస్ క్లబ్ నేతలు అభివర్ణించారు. నిజాలను నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే స్వేచ్ఛ పత్రికలకు ఉందని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మండల స్థాయి నుంచి పై స్థాయి వారెవరికి ఎదురు కావద్దని ఆకాంక్షించారు. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దురుద్దేశంతో అక్రమ పోలీసు కేసులు నమోదు చేయించడం, వారి వ్యక్తిగత వ్యాపారాలు ఇళ్లపై దాడులు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. అనుమతి లేకుండా సామాన్య పౌరుల ఇంట్లోకి సైతం చర్చకు వెళ్లే అర్హత ఎవరికీ లేదనే విషయం గమనించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బోలెమోని రమేష్, కొండన్న యాదవ్, ఖలీల్, శ్రీనాథ్, తరుణ్,రాజు, శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం, గోపాలకృష్ణ యాదవ్, అంజి, యూసుఫ్, రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలీ : పెద్దమందడి ఎస్ఐ శివకుమార్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తి తీసుకోవాలని పెద్దమందడి ఎస్సై శివకుమార్ అన్నారు మండల పరిధిలోని మనిగిల్ల గ్రామంలో పెద్దమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన జట్లకు గురువారం షీల్డ్ తో పాటు నగదు బహుమతులను ఎస్ఐ అందజేశారు విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో పాల్గొని జాతీయస్థాయి గుర్తింపు పొందాలని ఆయన పిలుపునిచ్చారు యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా స్వయం శక్తితో స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని తల్లిదండ్రులకు చేదోడుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో గ్రామస్తులు యం రాములు బి కే జ్ఞానేశ్వర్ రెడ్డి రాములు యాదవ్ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్ రెడ్డి నరసింహారెడ్డి ముప్పూరి సురేష్ మహేష్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత : ఎస్సై కుర్మయ్య



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టక్టార్లను పట్టుకున్నట్లు ఎస్సై కురుమయ్య తెలిపారు. ఇసుక ట్రాక్టర్లు మక్తల్ మండల పరిధిలోని చిట్యాల గ్రామాన్ని కి చెందిన ముడుమాల పెద్ద గణేష్ తండ్రి హనుమంతు, ట్రాక్టర్ నెంబర్ %=జ చీశీ ూ06ఖీజ%8304, మరియు వెంకటేష్ గౌడ్ తండ్రి హనుమంతు గౌడ్ ట్రాక్టర్ నెంబర్,%=ఎ చీూ ూ06జు%7970 లకు చెందిన రెండు ట్రాక్టర్లు చిట్యాల వాగు నుండి అక్రమంగా ఎలాంటి ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నరు అన్న సమాచారంతో నర్వ పోలీస్ వారు ట్రాక్టర్లను పట్టుకొని పీఎస్ కు తరలించి కేసు నమోదు చేయనైనదని ఎస్ఐ కురుమయ్య తెలిపారు.

## సాక్షి ఎడిటర్ పై దాడికి జర్నలిస్టుల నిరసన..



**కోస్గి మేజర్ న్యూస్:** సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ పోలీసుల దాడిని ఖండిస్తూ మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. గురువారం మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో కోస్గి మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను హరిస్తు ప్రభుత్వాలు అనేక చోట్ల దాడులు చేయటం సరైన ది కాదన్నారు.పోలీసుల దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈసందర్బంగా కోస్గి, గుండుమాల్ మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

భాగాలు ఉంటాయన్నారు. పరీక్షలోని ప్రతి విభాగంలో 60 శాతం ఉత్తీర్ణత సాధించాలని, మొత్తం 3 పేపర్లలో ఉత్తీర్ణత సగటున 70 శాతానికి తక్కువ కాకుండా ఉండాలని తెలిపారు. శిక్షణ పొంది పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారు, ప్రభుత్వ సర్వేయర్ కింద 40 పని దినాల పాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అప్రెంటిస్‌షిప్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. అప్రెంటిస్‌షిప్ శిక్షణ పూర్తయిన తర్వాత, లైసెన్స్ పొందడానికి డిపార్ట్‌మెంట్ నిర్వహించే అసెస్‌మెంట్ టెస్ట్‌లో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాలన్నారు. అసెస్‌మెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత అభ్యర్థికి లైసెన్స్ ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొదటగా మూడు సంవత్సరాల కాలానికి లైసెన్సు జారీ కోసం అభ్యర్థులు నిర్ణీత రుసుము చెల్లించి సీ.ఎస్.ఎస్.ఎల్.ఆర్ కార్యాలయానికి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. లైసెన్సు సర్వేయర్‌గా ఎంపికైన వారు నెలకు 30వేల రూపాయలకు పైగా ఆదాయంతో కూడిన ఉపాధి పొందవచ్చని అన్నారు. శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 17.05.2025 నాటికి ఓ.సీ, బీ.సీ లు అయితే 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 18 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో గణితం సబ్జెక్టుతో కలిపి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత, లేదా డ్రాఫ్ట్‌మన్ (సివిల్) ట్రేడ్‌లో ఎన్.సీ.వీ.టీ సర్టిఫికేట్ మరియు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, తెలంగాణ. లేదా తత్సమానం నిర్వహించిన ఎస్.ఎస్.సీ పరీక్షలో ఉత్తీర్ణత, లేదా తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన సంస్థ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా డిగ్రీ ఉండాలని, లేదా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ సర్వేయర్ మరియు ఎస్టిమేటర్ కోసం ఇంటర్మీడియట్ (వృత్తి) కోర్సులో ఉత్తీర్ణత, లేదా భారతదేశంలోని సర్వేయర్ల సంస్థ నిర్వహించే ల్యాండ్ సర్వేయింగ్‌లో ఇంటర్మీడియట్ లేదా చివరి పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారు, లేదా తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే నాలుగు నెలల కాలానికి ల్యాండ్ సర్వేయింగ్‌లో సర్టిఫికేట్ కోర్సులో ఉత్తీర్ణత, లేదా కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ లేదా వాటర్ సప్లై అండ్ శానిటరీ ఇంజనీరింగ్ టెక్నీషియన్‌లో ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సులో ఉత్తీర్ణత, లేదా ల్యాండ్ సర్వేయర్ సబ్జెక్టులో మూడు నెలల పాటు అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫైడ్ కలిగి ఉన్న వారు లైసెన్స్ సర్వేయర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు శారీరక దృఢత్వం కలిగి ఉండి, సివిల్ సర్జన్ నుండి సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం ఓ.సీ అభ్యర్థులు రూ. 10,000/-, బీ.సీలు రూ. 5,000/-, ఎస్సీ/ఎస్టీలు రూ. 2,500/- రుసుము చెల్లించాలన్నారు. శిక్షణ నిమిత్తం నమోదు కోసం మీ సేవా కేంద్రం నుండి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం కాపీ, టెన్త్, ఇంటర్మీడియట్ కాపీలు, ఐటిఐ (సివిల్), డిప్లొమా (సివిల్), బీ.టెక్ (సివిల్) వంటి మార్కుల మెమోతో పాటు నిర్దేశించిన విధంగా సాంకేతిక అర్హత సర్టిఫికేట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. చిరునామా రుజువుగా ఆధార్ కార్డు కాపీ, బి.సి, ఎస్.సి, ఎస్టీ అభ్యర్థులు తహశీల్దార్ జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. లైసెన్సు సర్వేయర్ కోసం ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 17వ తేదీ లోపు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

### - చిన్నప్పటి గాలి వీచిన పెద్ద ప్రమాదమే



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నీలహళ్లిలో పాతపాలెం నెట్టెంపాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఒక పక్కకు ఒరిగి ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్తంభం వద్ద కొత్తది ఏర్పాటు చేయాలని అన్నారు. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలతో నిత్యం ప్రమాదం అంచున జీవిస్తున్నామని స్తంభం పక్కల నివాసమున్న ఇళ్ల ప్రజలు తెలిపారు. అలాగే స్థంభంని సరిచేసి విద్యుత్ తీగలను పైకి నాగరాణి గ్రామ ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం స్టార్ట్ అవుతుంది కాబట్టి గాలి వానలు సొంగ కురుస్తున్నాయి కాబట్టి అధికారులు తొందరగా స్పందించి సమస్యను పరిష్కరించగలరని ఎలాంటి సంఘటన జరగక ముందే సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవన సముదాయంలో రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలను జిల్లా చైర్మన్ డా.కె.సుధాకర్ లాల్ రెడ్ క్రాస్ ఫౌండర్ హెన్రీ డ్యూనంట్ జన్మదినం సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్మెన్ డా. కె. సుధాకర్ లాల్ మాట్లాడుతూ ప్రపంచరెడ్ క్రాస్ దినోత్సవము సందర్భముగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని అత్యవసర సమయంలో క్షతగాత్రులకు మరియు తలసేమియా బాధితులకు రక్తం అత్యవసరం అని, వేసవి కాలంలో రక్తం కొరత ఉంటుందని మన జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని, జిల్లా లోని యువత, యువజన సంఘాలు రక్తదనం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటి సెక్రెటరీ రమేష్ రెడ్డి, ట్రెజరర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్, యుత్ రేడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకున్న ఎస్టి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న ఎస్టి అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో మోహన్ లాల్ తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న యూనిట్లను పరిశీలించి విద్యార్హత ఒరిజినల్ పత్రాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. నెల 12వ తేదీ సోమవారం బీసీలకు, 13 తారీకు ఎస్సీ అభ్యర్థులకు కు ఇంటర్వ్యూలు ఉంటాయని అభ్యర్థులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ ను నిర్మాణం చేపడుతున్నారు 20o24 సైజుతో 600 స్క్వేర్ ఫీట్లు లోపుగా నిర్మాణం చేపట్టుకోవచ్చునని అధికారులు తెలిపారు వంటగది హాలు బెడ్ రూమ్ తో నిర్మాణం చేపట్టుకోవచ్చని పిల్లర్ లేకుండా ప్రింతూ భీమ్స్ వేసుకొని వాటిపైన సిమెంట్ ఇటుకలతో నిర్మాణం చేపట్టుకోవాలని ఇలా నిర్మాణం చేయడం వల్ల దాదాపు 5 లక్షల లోపు పూర్తవుతుందని హౌసింగ్ ఏ ఈ చెప్పారు మండలంలోని లబ్దిదారులు ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న మోడల్ హౌజ్ ను చూసి తెలుసుకో వచ్చునని అధికారులు తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ముఖ్యమంత్రి వైఖరి సరైనది కాదు

### - ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదు
### - న్యాయంగా రావలసిన డిఏల,పిఆర్ సినీ అడుగుతున్నారు
### - డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ముఖ్యమంత్రి వైఖరి సరైనది కాదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్కా రామస్వామి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని నిజంగా నిజాయితీగా న్యాయంగా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రాజ్యాంగ సూచన ప్రకారం రావలసిన ఐదు డిఏలు పిఆర్సి అలాగే పెండింగ్ సమస్యలను పరిష్కరించమని అడుగుతున్నారు ముఖ్యమంత్రి ఉద్యోగుల వల్లనే రాష్ట్రం అప్పుల పాలవుతుందన్నట్లుగా దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులను అవమానిస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమ బాధ్యత విద్యారంగా అభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే, కాబట్టి అడుగుతున్నారు ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ అమౌంటు టీఎస్‌జిఎల్ఐ అమౌంటు రిటైర్మెంట్ ఫైనల్ బెనిఫిట్స్ దాదాపు 16 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఇవ్వడం లేదని ప్రభుత్వంతో మాట్లాడుతున్నా విషయాన్ని ముఖ్యమంత్రి ఉద్యోగులకుపైన ప్రజలకు హేయ భావం వచ్చే విధంగా, విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడడం ముఖ్యమంత్రి స్థాయిలో సముచితం కాదని తెలియజేశారు ఉద్యోగ ఉపాధ్యాయుల వల్ల రాష్ట్రం ఎప్పుడు అప్పుల పాలు కాదని పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల అసమంజసమైన పథకాల వల్ల రాష్ట్రం దివాలా తీసిందన్న విషయాన్ని గమనించాలని గుర్తు చేశారు. ప్రజలకు మేలైన పథకాలను అందించడంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుంటారని ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకొని ఇప్పటికైనా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన డి ఏ లను పిఆర్సిని పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. గోవర్ధన్ జిల్లా బాధ్యులు ఐ. యాదగిరిరావు , మోతిరాం ,డిటి నాయక్ ,ఎన్ మోతీరామ్, ఓ శోభన్ బాబు, సుజాత, సంపూర్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు

## ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్క నిరుపేదలకు అందాలి

### - ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి
### - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడ్ కార్తీక్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ను డెమోక్రసీ పార్టీ నాయకులు మాట్లాడుతూ. మే 10 నుండి 16 వరకు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు ఉంటాయి. పదేళ్ల టిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని తాము అధికారములోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చింది అని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని ఆయన్న అన్నారు. పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పథకాన్నింగా మార్చేసింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు పద్ధతులను పాటించకుండా ఇష్ట రాజ్యాంగ ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని అన్నారు. గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో పేర్లు రాసుకొని ఎమ్మెల్యే ఇన్చార్జి మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేసుకున్నారు ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున విడుదల అయిందని రెండవ మూడవ దశల లిస్టులో కూడా ఫైనల్ అవుతుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం బాధాకరమని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యతిరేక రావటం కోర్టు కూడా జోక్యం చేసుకోవడంతో వెనకకు తగ్గి లాటరీల పద్ధతిలో ఎంపిక చేసే విధానం తీసుకొచ్చి ఉంది అని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా ఏకపక్షంగా ఇంద్రమ్మ ఇళ్లను కేటాయింపులకు పాల్పడుతుందని జమ్మిచెడు కార్తీక్ అన్నారు. గద్వాల నియోజకవర్గంలో కూడా అవకాశం ఇవ్వకుండా మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబంధన పెట్టింది అని అన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని జరగని పక్షంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య పిడిఎస్యు హరీష్ గంజిపేట కోళ్ల అంజి, సుధాకర్, ఏటీఎం రాజు, బాలు, గౌతమ్ ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో సర్కారు విఫలం

### - సీఎం రేవంత్‌రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు
### - వడ్లను పరిశీలించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లా పాడు గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో డంపింగ్ చేసిన వరి ధాన్యాన్ని పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనేదికులేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. హైదరాబాద్‌లో కూర్చొని అందాల పోటీలపై రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నాడని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడటం అంటే సీఎంగా ఫెయిల్ అయ్యారనే అర్థమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు.రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు తగ్గించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో కరోనా వచ్చినా, నోట్ల రద్దు అయినా ఏరోజు కూడా రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్నడూ ఇంత ఆలస్యం జరగలేదని, కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరుతో 5కేజీల ధాన్యం కట్ చేస్తుందని మండిపడ్డారు.కార్యక్రమంలో చక్రధర్ రావు,డి.శేఖర్ నాయుడు,నూర్ పాషా,వెంకటేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,ముని మౌర్య,నక్క రవి,నరసింహులు,ఆంజనేయులు,రాజు,శ్రీనివాసులు,తిమ్మప్ప,నల్ల గట్టు రాముడు,కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడ్డ వ్యక్తులను రిమాండ్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో బుధవారం అర్జునయ్య ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ కు పంపినట్లు నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గురువారం ఉదయం శ్రీ శ్రీకోదండ రామస్వామి దేవాలయం ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా బుద్ధారం గ్రామానికి చెందిన బింగి శ్రీకాంతు వనపర్తి జిల్లా కేంద్రాల్లో నిశంకర్ గంజికి చెందిన బోయ మండ్ల నరేష్‌లు అగుపించగా పోలీసులను చూసి పారిపోతుండగా అనుమానించి ఇద్దరినీ పట్టుకొని విచారించగా మండల పరిధిలోని బుద్ధారం అర్జునయ్య ఇంట్లో చోరీకి పాల్పడ్డామని ఒప్పుకోవడంతో వారి నుండి డబ్బులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు ఇద్దరూ గతంలో వివిధ కేసుల్లో జైలుకెళ్ళి జైలు వీరిద్దరు పరిచయమయ్యారని జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి చర్యలకు పాల్పడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 మే 2025

# యువతకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆరు గ్యారెంటీ లను తుంగలో తొక్కిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా లలో ఒకటైన రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు మొండి చెయ్యి చూపిస్తున్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.నిరుద్యోగ యువతకు ఆశచూపి 5లక్షల వరకు రుణాలు ఇస్తామని చెప్పి దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు బ్యాంక్ సివిల్ స్కోర్ పేరిట కర్రీలు పెట్టి నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నదని మండిపడ్డారు. అసలే నిరుద్యోగులనీ వాటికి బ్యాంక్ సివిల్ స్కోర్ ఎక్కడ ఉంటుందని ఎక్కడి నుంచి తీసుకువస్తారనీ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. నిజంగా చిత్త శుద్ధి ఉంటే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చి నిరుద్యోగులకు చేయూత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జిల్లా నెట్ బాల్ జట్ల ఎంపిక

**ధన్వాడ మేజర్ న్యూస్ :** నెట్ బాల్ సంఘం తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు విక్రమాదిత్యా రెడ్డి శిరీష రాణి గౌడ్ ఆదేశాలను సారం ఈనెల 10 శనివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర క్రీడా ప్రాంగణంలో నారాయణపేట జిల్లా సబ్ జూనియర్ 16 సంవత్సరాల లోపు బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామ్మోహన్ గౌడ్ అంజద్ అలీ తెలిపారు ఈ ఎంపికలు పాల్గొనదలచిన వారు ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో నివేదించాలని వారు తెలిపారు ఈ ఎంపికలో పాల్గొనవలసిన వారు 31 మే 2009 తర్వాత జన్మించినవారై ఉండాలని వారు కోరారు ఈ ఎంపికలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15 నుండి 18 వరకు జనగామ జిల్లాలో జరిగే 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో నారాయణపేట జిల్లాకు ప్రతినిత్యం వహిస్తారని వారు తెలిపారు మిగతా వివరాలకు 9985979007 చేరావాని కి సంప్రదించగలరు.

# ముదిరాజుల హక్కుల కోసం పోరాటం చేద్దాం



**గుండుమాల్ మేజర్ న్యూస్:** తెలంగాణలోని ముదిరాజుల హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం గుండుమల్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ముదిరాజ్ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మారుస్తానని ఇచ్చిన హామీ ఇచ్చారని అన్నారు.ముదిరాజులు ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనాభా లో మనమెంతో పదవులలో మనకంత అని అన్నారు. త్వరలో కొడంగల్ లో జరిగే ముదిరాజ్ బహిరంగ సభకు ముదిరాజ్ బంధువులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్, బోయిన వెంకటయ్య ముదిరాజ్, కోట్ల హనుమంత ముదిరాజ్, దేవనూర్ బాలరాజ్ ముదిరాజ్, గుండుమాల్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు తిరుపతి ముదిరాజ్, బాలప్ప ముదిరాజ్, బోయిన్ వెంకటయ్య ముదిరాజ్,రాములు ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు 2025 కు చేనేత కార్మికుల నైపుణ్యాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జరగనున్న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ప్రత్యేకంగా అవార్డులను, ప్రోత్సకాలను ఇచ్చుటకు ఏర్పాటు చేసిందని గోవిందయ్య తెలిపారు. చేనేత డిజైనింగ్, వీవింగ్ లో నైపుణ్యం కలిగిన కళాకారులను గుర్తించుటకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. చేనేత పోచంపల్లి ఇక్కత్, గద్వాల పట్టుచీరలు, నారాయణపేట చీరలు,దర్రిస్, జనరల్ వెరైటీస్ లలో నైపుణ్యం కలిగిన వారికి గుర్తించి విజేతలకు ప్రభుత్వం 25 వేల రూపాయలు నగదు పురస్కారం, ప్రశంసా పత్రం, మెమొంటు లు అందిస్తున్నట్లు తెలిపారు. చేనేత నైపుణ్యంలో కలిగిన కళాకారులందరూ ఈనెల 15 వరకు దరఖాస్తులు ఇవ్వవలసిందిగా గోవిందయ్య కోరారు.

# బ్రహ్మా కుమారీస్ కేంద్రం వద్ద వ్యసనముక్త భారత్ అభియాన్ ర్యాలీ నిజెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్





**గద్వాల మేజర్న్యూస్:** మత్తు పదార్థాల వినియోగా నికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం తో పాటు వాటికి ఆకర్షితులు అయిన యువతను తిరిగి యధాస్థితికి తీసుకవచ్చేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు చేస్తున్నా కృషి అభినందనీయం ఆని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా లోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువతకు అవగాహన కల్పించేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు ఏర్పాటు చేసిన వ్యసనముక్త భారత్ అభియాన్ ర్యాలీని జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రం లోని బ్రహ్మ కుమారీస్ కేంద్రం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ, వాటికి అలవాటు పడి తమ విలువైన బంగారు భవిషత్తు ను వినాశనం చేసుకోవద్దని అన్నారు. యువత ఎల్లప్పుడూ తమ భవిష్యత్ లక్ష్యాల పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్ ను నిర్మించుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం కు వ్యతిరేకంగా ప్రచారం చెయ్యడం తో పాటు చెడు వ్యసనాలకు గురైన వారు తిరిగి యధాస్థితికి తీసుక వచ్చేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు జిల్లాలో ఊరూరా చేపడుతున్నా అవగాహన కార్యక్రమం ఎంతో అభినందనీయం ఆని, ఇలాంటి కార్యక్రమాలకు పోలీస్ ఎల్లప్పుడూ సపోర్ట్ గా ఉంటుందని అన్నారు. యువత బంగారు భవిష్యత్ ను వినాశనం వైపు తీసుకెళ్తున్న మత్తు పదార్థాలను అరికట్టేందుకు తెలంగాణ పోలీస్ టి ఎన్ ఎ బి కూడా అనేక చర్యలు తీసుకుంటుందని, జిల్లా లో పోలీసు యంత్రాంగం రోజు ఏదో ఒక చోట మత్తు పదార్థాల దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, జిల్లా లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రత్యేక వాహనం పై కుంభకర్ణుడి బొమ్మల రూపంలో ప్రదర్శన ద్వారా చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం అందరినీ ఆకర్షిస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై మొగిలయ్య, ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ్య విశ్వ త విద్యాలయం రాజయోగి మంజుల , గద్వాల్ సిఐ టంగుటూరు శ్రీను, రూరల్ ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలులో అధికారుల పర్యవేక్షణ కరువు

## - ఒక క్వింటల్‌కి ఐదు కిలోల తరుగు - ఒక బస్తా కి 20 రూపాయల వసులు చేస్తున్న అధికారులు

## - సిపిఎం మండల కార్యదర్శి వర్ధ0సైదులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేటలో వడ్లు కొనుగోలు కేంద్రాలలో అధికారుల పర్యవేక్షణ కరువైందని అధికారులు అందుబాటులో ఉండడం లేదని సిపిఎం సీనియర్ నాయకులు రాములు, మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హాజీపూర్ చందాపూర్ సెంటర్లో వరి రైతులూ ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాగు తూకం తప్ప అదనంగా కాంటాలు చేయొద్దని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వడ్లు కొనుగోలు కేంద్రాలలో క్వింటాలుకు మూడు నుంచి 5 కిలోలు అదనంగా తూకం వేస్తున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలలో 40 కిలోల బ్యాగుకు ఖాళీ బస్తా ఎంత ఉంటే బస్తా తూకమే అదనంగా వేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా 40 కిలోల బ్యాంకు ఒక కిలో 300 గ్రాములు కొన్ని చోట్ల ఒక కిలో 400 గ్రాములు ఒక కిలో 500 గ్రాములు తరువు తీస్తున్నారని అన్నారు. రైతులందరూ ధాన్యం తీసుకొచ్చి మార్కెట్లో పోస్తే కొనుగోలు చేసే పరిస్థితిలలో ప్రభుత్వం లేదని అన్నారు. ఆన్లైన్ ఇబ్బందులు సంచుల ఇబ్బందులు చెబుతూ అధికారులు తప్పించుకుంటున్నారని దీన్ని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ వ్యాపారస్తులు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి ఖర్చులు ఇతర అనేక ఖర్చులు అంటూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కూడా లేవని తాగడానికి మంచినీరు కూడా లేదని అన్నారు. హాజీపూర్ మిల్లును వదిలేసి ఉప్పర్ పల్లి లో ఉన్న మిల్లుకి వడ్లు సరఫరా చేయడం వల్ల రవాణా సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. అమాలి ఖర్చు అని బస్తకి ?20 తీస్తూ రైతులని నిట్ట నిలువున ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో వర్షం పడితే దాన్యంపై కప్పడానికి కనీస పడాలు లేవని వారు గుర్తు చేశారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వడ్లు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివ కుమార్ రైతులు గణేష్ తిరుపతి నాయక్ రవి సురేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియాను తరిమేద్దాం

## - జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకటదాస్




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తలసీమియాను తరిమేయాలని జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకటదాస్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయం ( పాత పాత కలెక్టరేట్) ప్రాంగణంలో ప్రపంచ తలసీమియా అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట దాసు మాట్లాడుతూ తల సేమియా అనేది జన్యుపరమైన రక్త రుగ్మత అని తల సీమియా వ్యాధికి కారణమైన జన్యుపరమైన లోపం తల్లిదండ్రుల ద్వారా వారి సంతానానికి సంక్రమిస్తుందని తెలిపారు. తలసిమియా వ్యాధి గల చిన్నారులు అలసిపోవడం, పెరుగుదల లోపించడం, తరచుగా అంటువ్యాధులకు గురి కావడం, హిమోగ్లోబిన్ రెండు నుంచి మూడు గ్రాములు మాత్రమే ఉంటుందని శరీరంలో కాలేయము, ప్లీహము పెద్దగా అవ్వడం, కడుపు ఉబ్బిపోవడం తదితర లక్షణాలతో బాధపడుతుంటారని వీరికి ప్రతినెలా రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతినెల రక్త పరీక్షలు పరీక్షలు చేయాలి, శరీరంలో ఐరన్ నిల్వలు ఎక్కువ అవడం వలన మెదడు, గుండె, కాలేయము, మూత్రపిండాలు తదితరభయాలు ప్రభావితం అవుతాయని ఐరన్ నిల్వల్ తగ్గడానికి ప్రతి నెల మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తలసిమియా వ్యాధి గల చిన్నారులకు రక్తసంబంధికుల ద్వారా సేకరించిన ఎముక మజ్జ మార్పిడి ద్వారానే పూర్తి పరిష్కారం లభిస్తుందని తెలిపారు ఎముక మజ్జ మార్పిడికి పది నుంచి పదిహేను లక్షల దాకా ఖర్చవుతుందని కేవలం సులభమైన రక్త పరీక్ష ద్వారా తలసీమియా వ్యాధిని నిర్ధారించుకోవచ్చని మేనరికపు వివాహాలు చేసుకోకపోవడం, వివాహానికి ముందు తలసిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం లాంటి నివారణ చర్యల ద్వారా తలసిమియా వ్యాధిని లేకుండా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ ప్రదీప్, పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి, ఎం ఎల్ హెచ్ పి లు నీరజ్, పర్యవేక్షణ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పియు అధికారులు




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పాలమూరు విశ్వవిద్యాలయ అధికారులు సందర్శించారు. 2025-26 విద్యా సంవత్సరానికి కళాశాల అనుబంధాన్ని పొడిగించేందుకు అధికారులు వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ నారాయణగౌడ్ మాట్లాడుతూ కళాశాలలోని సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, అదనపు తరగతి గదులను వెంటనే మెరుగుపరచాలని పరిశీలనా కమిటీ సూచించిందని తెలిపారు. అధికారులు కళాశాలలోని బోధనా సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. రాబోయే విద్యా సంవత్సరానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కళాశాల యాజమాన్యానికి పలు సూచనలు చేశారు.

## స్మశాన వాటిక దారి కబ్జా పట్లా గ్రామస్థుల ఆందోళన

### - సమస్యను పరిష్కరిస్తానన్న ఎస్సై శ్రీహరి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్మశాన వాటిక వెళ్ళే బాటను గత కొంతకాలం కబ్జా గురవుతున్న విషయం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నరు. గ్రామస్తులు రోడ్డుపై కూర్చొని ధర్నా నిర్వహించారు. ఎస్సై శ్రీహరి జోక్యం చేసుకొని విషయాన్ని తొందరగా పరిష్కరిస్తానని తెలియజేశారు. రోడ్లపైకి మెట్లు వేసి కబ్జా చేశారు. రోడ్డును తవ్వి ఇంకుడుగుంత చేస్తాడు. ఇలా ఎవరికి వారు రోడ్లను కబ్జా చేసుకుంటి పోతే అసలు గ్రామ వాసులకు రోడ్లు అవసరం లేదా? బహిరంగానే రోడ్లను కబ్జా చేసుకుంటే ఎందుకు పట్టించుకోరు? ఇంత బహిరంగా కబ్జా చేస్తుంటే ఆర్ అండ్ బి అధికారులు ఏమి చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం అధికారులు పట్టించుకోలేదని ధరూర్ గ్రామస్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా కబ్జాకు గురవుతున్నందువల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రమాదాలు జరుగుచున్నాయి. కాబట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి ఇరువైపులా కబ్జా కి గురికాకుండా గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను నారాయణ పెట్ లో రాష్ట్ర రవాణా సంస్థ అధారిటీ బోర్డు సభ్యుడు పోషల్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పోషల్ రాజేష్ మాట్లాడుతూ మంత్రి వర్యులకు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రథసారథిలా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే మంత్రి వర్యులకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. నారాయణపేట నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ పర్ణికారెడ్డి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు రాష్ట్రానికి వన్నెతెచ్చాయని కొనియాడారు.ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి మజ్జిగ మరియు లస్సీ నీ సరఫరా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బండి వేణుగోపాల్, సరఫ్ నాగరాజు,మాజీ కౌన్సిలర్ లు కార్తీక్, వినోద్‌లు, నారాయణపేట టౌన్ ప్రెసిడెంట్ సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్, సూతరి సతీష్, జనార్ధన్‌లు, డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు ముస్తఫా ఫరూక్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పట్ల ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

### - పదవ తరగతి. ఇంటర్ ఫలితాల్లో బాలికల ఉత్తీర్ణత శాతం పెరగడం అభినందనీయం - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

### - ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, సన్మానించిన జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవడమే కాకుండా క్రీడలు, వ్యాయామం పట్ల శ్రద్ధ పెట్టి సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఇటీవల వచ్చిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు గురువారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని అందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అభినందించారు. ముఖ్యంగా జిల్లా నుండి అమ్మాయిలు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం, అత్యధిక మార్కులు అమ్మాయిలే సంపాదించడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 3 గిరిజన అమ్మాయిలు జేఈఈ మెయిన్ కు ఎంపిక అయ్యారని వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇప్పుడు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకులనీ మండల విద్యా అధికారులు పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని సూచించారు. విద్యార్థులకు ఇది ప్రారంభం మాత్రమే అని భవిష్యత్తులో చదువుతో పాటు వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటూ చదువుతో పాటు ఆరోగ్యాన్ని సంతులనం పాటించాలని సూచించారు. ఇప్పుడు సన్మానం పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్‌లో సీట్లు సాధించే విద్యార్థులకు తన ఇంట్లో భోజనానికి ఆహ్వానిస్తానని అన్నారు. జిల్లా నుండి ఉత్తమ మార్కులు పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సైతం కలెక్టర్ చేతుల మీదుగా మొత్తం 50 మంది విద్యార్థులకు సన్మానం చేశారు. విద్యార్థులకు మెమెంటో తో పాటు వారి జీవితంలో ఉత్తేజపరిచే విధంగా ఎ.పి.జె కలాం రాసిన ఇగ్నేటెడ్ మైండ్స్ పుస్తకాని బహుకరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ గని, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎ.అంజయ్య, ఏ.సి.జి గణేష్, మండల విద్యా అధికారులు, ప్రినిపాల్స్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చొరబడిన బంగ్లాదేశ్ దేశాలవారిని ఎరివేయలి

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్రమంగా చొరబడిన బంగ్లాదేశ్ దేశాలవారిని ఎరివేయలని ఏవో సరితా రాణి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు టి. రామాంజనేయులు మాట్లాడుతూ పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా భారతదేశంలో నివాసం ఉంటూ ఉగ్రవాద కార్యకలాపాలకు తెరులేపుతు న్నారు. పౌరసత్వం లేకున్న అబద్ధపు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓటర్ ఐడి కార్డులను సృష్టించి నివాసం ఉంటున్నారు అనికేంద్ర హెూం శాఖ ఆదేశించిందని. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటివారిని పోలీసు శాఖ గుర్తించి వారి వెంటనే వారిని వెనక్కి పంపాలని అక్రమ పౌరసత్వం రద్దు చేయాలని. కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని రోహింగ్యాలు గుర్తించి చట్టపరమైన చర్య తీసుకోవాలని శాంతిభద్రతలను పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కలరమసాయిబాబ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,జిల్లా కార్యదర్శి స్వప్న ,ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాసు బిజెపి నాయకులు రాజేష్ అయ్యా, శ్యామ్ శ్రీపాద రెడ్డి,హన్మంత రాయ ,శ్రీనివాసులు ,పాల్వాయి రాముడు,రామిరెడ్డి,మోహన్ రెడ్డి, డబ్బిలేటి నరసింహ,రెడప్ప,వాసు, తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు పరిష్కారం చేసుకోండి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రమాకాంత్



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రమాకాంత్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల ఉన్నతాధికారులు మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14రోజున జరగబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ %చీ× ాాష్% లు ఇతర సివిల్ కేసులు సత్వరంగా నోటీసులు పంపించి లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు సమయాభావం ఖర్చులు ఆదా అవుతాయి రాజీమార్గం ద్వారా ఇరువు వర్గాలు సుఖ సంతోషాలతో జీవించవచ్చు రాజీ మార్గమే రాజ మార్గము అన్నారు జిల్లాలో ఎలక్ట్రిసిటీకి సంబంధించిన కేసులు అన్నీ కూడా రాజీ అయ్యే కేసులు పరిష్కరించుకోవచ్చు అని ఇవే కాకుండా రాజీ అవదగు క్రిమినల్ కేసులు పెట్టి కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు భూ వివాదానికి సంబంధించిన సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. సివిల్ కేసుల్లో కోర్టు ఫీజు తిరిగి ఇవ్వబడుతుందని కక్షిదారులందరూ ఈ సదవకాశాన్ని నియోగించుకోగలరని ఇట్టి కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీమా సుల్తాన బ్యాంకు ఉన్నతాధికారులు ఎలక్ట్రిసిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ముఖచిత్ర గుర్తింపు జిల్లాలోనే చేపట్టండి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల వైద్య చికిత్సల కై హైదరాబాద్ తార్నాక ఆర్టీసీ హస్పేటల్ లో చేపట్టిన 'ముఖ చిత్రం గుర్తింపు(ఫేస్ వెరిఫికేషన్) బొటన వేలి ముద్రల' ప్రక్రియను మహబూబ్ నగర్,నాగర్ కర్నూలు జిల్లాలోని ఆర్టీసీ క్లీనిక్ లలో ఏర్పాటు చేయాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, ఉపాధ్యక్షుడు జిబి పాల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం వారు ఆర్ఎం ను కలిసి వినతిపత్రం సమర్పించారు.విశ్రాంత ఉద్యోగ భార్యభర్తల వైద్య చికిత్సలకై వారి 'ముఖ చిత్రాలు,బోటన వేలు ముద్ర' లను కంప్యూటర్ లో నిక్షిప్తం చేసేందుకు హైదరాబాద్ తార్నాక ఆర్టీసీ హస్పేటల్ కు రావాలని యాజమాన్యం సూచించారని, వయోవృద్ధులైన విశ్రాంత ఉద్యోగులు అనేకమంది అనారోగ్యంతో,నడవలేని స్థితిలో హైదరాబాద్ కు రాలేని పరిస్థితుల్లో ఉన్నారని,ఈ ప్రక్రియ మహబూబ్ నగర్,నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ఆర్టీసీ క్లీనిక్ లలో నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇందుకు ఆర్ఎం సానుకూలంగా స్పందించి తార్నాక సూపరింటెండెంట్ తో సంప్రదించి తగు నిర్ణయానికి యత్నిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆర్టీసీ మెడికల్ అధికారిగా డాక్టర్ సుజాత: మహబూబ్ నగర్ ఆర్టీసీ మెడికల్ అధికారిగా డాక్టర్ సుజాత నూతనంగా నియమితులైయ్యారు.ఈ మేరకు గురువారం ఆమె విధుల్లో చేరగా,గత సంవత్సరం డిసెంబర్ లో ఇక్కడ నియమితులైన డాక్టర్ రమాకాంత్ ఇటీవల హైదరాబాద్ తార్నాక ఆర్టీసీ హస్పేటల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, ఉపాధ్యక్షుడు జిబి పాల్ బదిలీపై వెళుతున్న డాక్టర్ రమాకాంత్ ను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలుకుతూ, నూతనంగా నియమితులైన డాక్టర్ సుజాత ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజసింహుడు,పాల్ మాట్లాడుతూ,మందుల సరఫరా కొరత లేకుండా, ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన చికిత్సలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సాదత్ అలి, ఇసానుల్లా హాక్, ఫార్మసిస్ట్ అనిత, రాములు, స్టాఫ్ నర్స్ ఆనందమ్మ, రేఖ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 మే 2025

## ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



**గద్వాల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల నిర్బంధ తనిఖీలకు నిరసిస్తూ టియు డబ్ల్యూ జే – ఐ జేయు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం. కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నాం. రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని, ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ కూడా ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, హరికృష్ణ,శ్రీనివాసులు ముస్తాఫా, వెంకటేష్, మధు, లోకేష్, నల్లన్న, గోకారి, వెంకటేష్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థ విశ్వవ్యాప్త మానవతా ఉద్యమానికి ప్రతీక జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



గద్వాల మేజర్ న్యూస్: ఐడీఓసీ ఆవరణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 8న అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ స్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. మానవతా సేవలకు అతను చేసిన అపూర్వ కృషికి గుర్తుగా, మొట్టమొదటి నోబెల్ శాంతి బహుమతి ఆయనకు లభించిందని పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సంస్థ విశ్వవ్యాప్త మానవతా ఉద్యమానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.విపత్తుల సమయంలో సహాయ సహకారాలు రక్తదానం, ఆరోగ్య సంరక్షణ, విపత్తు సంసిద్ధత తదితర రంగాల్లో ఈ సంస్థ చేపడుతున్న సేవలు ప్రాతినిధ్యం గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా బాగా సేవలందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. హెన్రీ డ్యూనాంట్ మానవతా సేవలను అనుసరించి, బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అయ్యప్ప రెడ్డి,వరద రవి కుమార్, అక్బర్ భాషా, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో పళ్ల బుజుర్గు రెవిన్యూ గ్రామం మాయం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెవిన్యూ రికార్డు ఆన్ లైన్ లో నారాయణపేట పళ్ల బుజుర్గ్ రెవిన్యూ గ్రామం మాయం కావడం విశేషం.గ్రామం పుట్టినప్పటి నుంచి రికార్డుల్లో ఉన్న పళ్ల బుజూర్గ్ ఉన్నది.ఈ గ్రామంలో వందలాది మంది రైతులు తమ పొలాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే గురువారం నారాయణపేట మండలం పళ్ళ బుజురుగ్ రెవెన్యూ గ్రామంలో వ్యవసాయ అధికారి ఫార్మర్ రిజిస్టర్ చేయడం కొరకు పళ్ళ బుజురుగు గ్రామంలో హనుమాన్ దేవాలయం లో పళ్ళ బుజురు రైతుల ఫార్మర్ రిజిస్టర్ చేస్తున్న సందర్భంలో పళ్ళ బుజురు రెవెన్యూ గ్రామ పేరు ఆన్లైన్ లో చూపించక పోవడంతో అందరూ విస్తుపోయారు.అంతేకాకుండా అక్కడున్నటువంటి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూములు ఎక్కడికి పోయాయని తమ బతుకులు ఏమి కావాలని వ్యవసాయ అనిల్ ను ప్రశ్నించారు. తమ గ్రామం పళ్ళబుజూర్గ్ పేరు ఆన్లైన్లో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడున్నటువంటి రైతులను గుర్తించి వెంటనే పళ్ళ బుజూర్గ్ రెవెన్యూ గ్రామం పేరు ఆన్లైన్లో ఎక్కించి ప్రతి ఒక్క రైతుకు ఫార్మర్ రిజిస్టర్ చేసి ఐడి నెంబర్ ఇవ్వాలని రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మంటల్లో రెండు ద్విచక్రవాహనాలు దగ్ధం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు మంటల్లో రెండు ద్వి చక్రవాహనాలు దగ్ధమైన ఘటన మండలం లోని బెక్కెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేర్ మండలం సుగూర్ కు చెందిన గోవింద్, ఎర్రన్న తమ గొర్రెల మందలను బేక్కేమ్ శివారులో మేపెందుకు వచ్చి ద్విచక్ర వాహనాలను మందల సమీపంలో నిలిపారు. వారు గురువారం గొర్రెలను మేపెందుకు తీసుకెళ్లగా సమీప పొలంలో మంటలు చెలరేగాయి ఈ క్రమంలో బైక్ లు గొర్లకు సంబందించిన వలలు కూడా అంటుకున్నట్లు బాధితులు తెలిపారు.

## సజావుగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు



**లింగాల, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుదారులకు బుధవారం అధికారులు ఎంపీడీవో కార్యాలయంలో సజావుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజీవ్ యువవికాసం స్కీం కోసం తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు తుమ్మన్ పేట పరిధిలో 51 మంది దరఖాస్తు చేసుకోగా 20 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. వారిలో ఎస్సీలు 23 కు 6 మంది ఇంటర్ కు హాజరయ్యారు. ఎస్టీలు ముగ్గురికి ఒకరు, బీసీలు 24 కు 12 మంది, ఈబీసీలు ఒకటికి ఒకరు హాజరయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెద్ద కార్వాముల పరిధిలో 42 మంది దరఖాస్తు చేసుకోగా 9 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో ఎస్సీలు నలుగురు దరఖాస్తు చేసుకోగా ఒకరు మాత్రమే హాజరయ్యారు. ఎస్టీలు 10మందికి 6 మంది, బీసీలు 27 కు ఒకరు మాత్రమే హాజరు కాగా మైనార్టీలు ఒకరు దరఖాస్తు చేసుకోనగ అతను ఇంటర్వ్యూకు హాజరైనట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు ఎంపీడీఓ చంద్రశేఖర్ తో పాటు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు తుమ్మన్ పేట మేనేజర్ రామకృష్ణ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెద్ద కార్వాముల మేనేజర్ సోము కుమార్ హాజరయ్యారు.నేడు ఉదయం 10 గంటలకులకు లింగాల ఎస్బిఐ, అచ్చంపేట వివిధ బ్యాంకుల పరిధిలో దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ, యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చు అభ్యర్థులు మీ సేవలో అప్లై చేసుకున్న దరఖాస్తు ఫారం తో పాటు అన్ని రకముల సర్టిఫికెట్లు రెండు జతల జిరాక్స్ కాపీలతో సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

## విజయవాడ సాక్షి ఎడిటర్ పై పోలీసులు దాడి చేయడం విచారకం

### - జడ్చెర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి మిడ్జిల్ ప్రెస్ క్లబ్ విలేకరులు వినతి పత్రం అందజేత

### - ప్రజాస్వామ్యంపై పోలీసుల దాడి ఖండించి, నల్ల బ్యాడ్జిలు దరించి నిరసన తెల్పిన మిడ్జిల్ ప్రెస్ క్లబ్ విలేకరులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం మెయిన్ రోడ్ వద్ద జడ్చెర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి మిడ్జిల్ ప్రెస్ క్లబ్ విలేకరులు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇలాంటి సంఘటనలు పునరారుతం కాకుండా చూసుకోవాలి అని అన్నారు .త్వరలో మిడ్జిల్ లో ప్రెస్ మీట్ పెడతాను అందరు విలేకరులు పాల్గొనాలి అన్నారు . విజయవాడ సాక్షి ఎడిటర్ పై పోలీసులు దాడి చేయడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని మిడ్జిల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు బరిగెల వెంకటయ్య అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం విచారకరమని అన్నారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం బాధాకరమన్నారు. సమాజంలో తప్పుచేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం శిక్షించేందుకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రత్యేకించి చట్టాల రూపకల్పన చేశాయని ఇందుకోసం కోర్టులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. కారణం లేకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా నల్ల బ్యాడ్జిలు దరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమలో సాక్షి బాల్ రెడ్డి .ఈనాడు రాఘవేందర్ రెడ్డి ,నవ తెలంగాణా రాజేష్ ,సూర్య నిరంజన్ , పద్మక్రాంతి బాల్ నారాయణ ,మనం శ్రీనివాస్ ,వెలుగు సూర్య కేశవ్ ,తెలంగాణా ఎక్స్ప్రెస్ భీమ్ రాజు ,దిశా పరుషరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఐఎన్‌టియుసి హర్షం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల ఐఎన్‌టియుసి విద్యార్థి అధ్యక్షులు సంజీవరెడ్డి తమ హర్షణ వ్యక్తం చేశారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు ఐ ఎన్ టి యు సి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఉగ్రవాదాన్ని తుది ముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ' ఆపరేషన్ సింధూర్ ను సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఐ ఎన్ టీ యూ సి ఆధ్వర్యంలో ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ యోమిక సింగ్ చిత్ర పటాలు, జాతీయ జెండాలతో వేడుకలు నిర్వహించారు. భారత్ తో పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఇప్పుడు పాకిస్తాన్ కు అర్థమైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ కు ఇండియన్ ఆర్మీ తగిన బుద్ధి చెప్పింది. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద అంతానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడనున్నాయని . ఈ సందర్భంగా ఆర్మీ చీఫ్ కు,భారత సైన్యానికి, అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం,ఐ ఎన్ టీ యూ సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ,ఐ ఎన్ టీ యూ సి అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష , బల్మూర్ మండలం అధ్యక్షులు చందు నాయక్, ఉపాధ్యక్షులు మౌలానా, రాజు, స్వామి గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శేఖర్, గణేష్,లాలు నాయక్ ,చందర్,తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్, తాలూకా సెక్రెటరీ వెంకటేష్,అన్వర్ పాషా,అజ్జు, చాన్ పాషా శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మే 20న జాతీయ కార్మిక సమ్మెపై ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



**మాగనూరు మేజర్ న్యూస్ :** కార్మిక విధానాలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్ తీసుకొచ్చిన కేంద్రానికి నిరసన తెలియజేస్తూ మే 20న దేశవ్యాప్తంగా జాతీయ సమ్మెలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కార్మికులందరు పాల్గొనబోతున్నారని ఎంపీడీవో కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ మండల కార్యదర్శి నాగేష్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్ది కాలంగా కార్మిక వర్గం పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి రద్దుచేసి ,కొన్ని రద్దు చేసి యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20 సమ్మె జరగబోతున్నదని తెలిపారు. కార్మిక కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని, కార్మికుల సమిష్టి బేరసాల శక్తిని నిర్వీర్యము చేయబడుతుందని, ఉద్యోగ అభద్రత, ఉపాధి తదితర సమస్యలు తీవ్రతరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని పరిస్థితులను అన్నిటినీ సమీక్ష చేసి కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 20న దేశ వ్యాప్తంగ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. మండల కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలో గ్రామ పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ హరీఫ్ బోర్ మెకానిక్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాఖ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బాల్య వివాహ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 18 సం. లోపు ఆడ పిల్లలకు 21 సం లోపు మగ పిల్లలకు వివాహాలు జరుపకూడదని, పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదని, నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్నీ గుర్తుచేశారు. అలాగే లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఆపదలో వున్నా బాలలను సంరక్షించడానికి 24 గం. 1098 అనే నంబర్ అందుబాటులో ఉంటుందని పిల్లలకు సంబందించిన ఎలాంటి సహాయం కావాలన్నా పై నంబర్ కు ఫోన్ చేసి తెలపవచ్చని చెప్పారు.గ్రామ కార్యదర్శి చాణిక్య రెడ్డి గారు మాట్లాడుతూ మా గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమం లో సంక్షేమ శాఖ సిబ్బంది లక్ష్మణ్ నాయక్, శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ తాహసిల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి ధర్నా



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలంలో అక్రమ ఇసుక తరలింపుకు అక్రమంగా ఎర్ర మట్టిని తరలింపుకు కెనాల్ మొరం అమ్ముకుంటున్న మాఫియాకు సహకరిస్తున్న మిడ్జిల్ తాసిల్దార్ ను వెంటనే సస్పెండ్ చేసి వీటిపై విచారణ జరపాలని కోరుతూ గురువారం మిడ్జిల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజెపి నాయకులు బుచ్చయ్య, వెంకట్, వెంకట్ రెడ్డి ,వాసుదేవ్ ,గుమ్మకొండ శ్రీనివాసులు ,సంపంగి నరేష్ ,జంగయ్య , ఆంజనేయులు, వడ్డేతిరుపతయ్య, పరశురాములు, చంద్రశేఖర్, అరవింద్ ,నవీన్, రైతులు పాండు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వకై,జరుగుతున్న(ఫారంపౌండ్)ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ జయరాం నాయక్,ఎంపీఓ భద్రూ నాయక్,ఏపీఓ జ్యోతిలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి కార్మికులను,ఫీల్డ్ అసిస్టెంట్ ను పని జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మల్లేపల్లి గ్రామపంచాయతీలోని తిమ్మారెంటి కుంటా తండాలో నేనావత్ దేవ్యా నాయక్ కూతురు మంగ వివాహానికి 10,000 రూ ఆర్థిక సహాయం అందించిన వ్యాపారవేత్త పాసులది లింగరెడ్డి,కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాండవాసులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేశామని కోస్గి ఎస్ ఐ బాలరాజు తెలిపారు. కురువ మల్లేష్ , రవీందర్ రెడ్డి, మల్లేష్ ల పై కేసు నమోదు చేశామని అన్నారు ప్రాథమిక సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు -ఏఎస్ఐ ఆంజనేయులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 07 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** లైసెన్సు సర్వే యర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు స్వీకరించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలనీ తెలిపారు. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు 10 వెలు బీసీ అభ్యర్థులకు 5 వెలు ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిది నాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కు కోసం 8555813317 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## ఉగ్రవాదాన్ని అంతమొండిస్తేనే శాంతి ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** ప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొండిస్తేనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి సామరస్యం నెలకొంటుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రోజున తన నివాస కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోనే అన్ని దేశాది నేతల ఏకమై ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గం లో అమాయక ప్రజలను పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్దని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వంను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూరులో వీరోచిత దాడులు చేసిన భారత సైన్యం పాత్ర మరువలేందని కొనియాడారు. ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షించాలని కోరారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి వైద్య అధికారి శిరీష



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** వేసవి లో భానుడి ప్రతాపము రోజురోజుకు తీవ్ర రూపం దాల్చి ప్రజలను అనారోగ్యాలకు గురయ్యాల చేస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చిన్న చింతకుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శిరీష తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దావఖానలో వైద్యాధికారి శిరీష విలేకరితో మాట్లాడుతూ వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ అధిక ఉష్ణోగ్రతలు ఉక్క పోత కారణంగా బయట కు పనికి వెళ్లే వారు కాకుండా ఇంట్లో ఉండే వృద్ధులు పిల్లలు సైతం వనదెబ్బ గురయ్యే ప్రమాదము ఉంటుందని వైద్యాధికారి తెలిపారు కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ సోకకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు ఉదయము 12 గంటల లోపే బయటి పనులు పూర్తి చేసుకోవాలని అత్యవసరము అయితేనే తప్ప మధ్యాహ్నవేళలో బయటకు వెళ్లక పోవడం మంచిదని ఆమె తెలిపారు అత్యవసర పరిస్థితి వెళ్లాల్సి వస్తే తలకు టోపీ లేదా గొడుగు వెంట తీసుకొని వెళ్లాలన్నారు వడదెబ్బ లక్షణాలు అనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం మంచిదని వైద్యాధికారి తెలిపారు వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోవడం వలన ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందని వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ముఖ్యంగా చల్లటి నీరు ఓ ఆర్ ఎస్ ద్రవణం పండ్ల రసాలు తీసుకోవడం తేలికైన దుస్తులు ధరించడం చాలా ముఖ్యమన్నారు వడదెబ్బ తగిలిన వారికి లక్షణాలు ఈ విధంగా ఉంటాయి తలనొప్పి. వాంతులు. మైకం. అధిక జ్వరం. తల తిరగడం. స్పృహ కోల్పోవడం లక్షణాలు కనిపిస్తే వెంటనే చిన్న చింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కలిసి వైద్య సహాయం తీసుకోవాలని ఆమె తెలిపారు ముఖ్యంగా వృద్ధులు పిల్లలు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదని వీలైనంతవరకు ఇంట్లోనే ఉంటూ వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష : ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురుకి జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు, అందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 18 మందిని కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు, అందులో కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన ముద్రాచ రమేష్, వంగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన నార్ల కంటి హరీష్ సాగర్, కల్వకుర్తి పట్టణానికి చెందిన పానుగంటి అనిల్, కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన నీరటి రమేష్ కు మూడు రోజుల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు, సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 14 వాహనాలకు న్యాయమూర్తి జరిమాన విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 10న శనివారం రోజున కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు డాక్టర్ శివరాం తెలిపారు, రక్తదానం మరొకరికి ప్రాణదానమని, పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాల యువత పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని డాక్టర్ శివరాం కోరారు.

## మృతుడి కుటుంబానికి డీ ఎన్ ఆర్ ఆర్థిక సహాయం



**ఊర్కొండ: మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన నేరళ్లపల్లి రాములు ప్రమాదంలో గత పది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డీ ఎన్ ఆర్) మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండగా ఉంటూ తనదైన శైలిలో మండల ప్రజల మనస్సులో ముద్రవేసుకుంటున్న డీ ఎన్ ఆర్ సేవలను కొనియాడుతున్నారు. ప్రతి పేద కుటుంబానికి సహాయం చేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అరిఫ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, మాజీ వార్డు సభ్యులు రవి వాల్మీకి, వడ్డే శ్రీను, మండల సేవదళ్ అధ్యక్షుడు పోలె గణేష్, నాయకులు ఆకుల దయాకర్, దార రాజు, అలకుంట శంకర్, కృష్ణయ్య, శ్రీను, జంగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం శివారులోని పి.జె.పి కాలువ సమీపంలో బైక్‌పై వస్తున్న ఉప్పరి నర్సింహులు (వయసు 45), బింగిదొడ్డి గ్రామ నివాసి, %ూ06జుజీ% 9961 నెంబర్ బైక్‌ను మాక్స్ క్యాంపు వాహనం (%ూ08ఖజీ%9366) బుధవారం రాత్రి 7:15 నిమిషాలకు ఢీకొట్టింది. వాహనం ఐజా నుండి గద్వాల్ దిశగా వేగంగా, అజాగ్రత్తగా వెళ్లడంతో జరిగిన ఈ ప్రమాదంలో నర్సింహులుకు ముఖం,తల భాగాల్లో తీవ్రమైన గాయాలు వచ్చాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ నర్సింహులు మరణించారు. ఈ ఘటనపై సంబంధిత వాహన డ్రైవర్ శ్రీధర్ (నివాసి: హైదరాబాద్) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

### టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు గురు ప్రసాద్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలాల విలేకరుల ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ బి.సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాటీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు, సాక్షి రిపోర్టర్ గురుప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత తో ఉన్న సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఎపీ పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వానికి తమకు అనుకూలంగా వార్తలు రాయాలని, అదేవిధంగా రిపోర్టర్ లను అదుపులో ఉంచుకోవడానికి ఇలాంటి సంఘటనలు నిదర్శనం అని మండిపడ్డారు. ఈ అక్రమ దాడులకు భయపడేది లేదని ఉమ్మడి మండలాల విలేకరులందరూ ముక్తకంఠంతో దాడిని ఖండిస్తున్నామన్నారు. వెంటనే దాడి చేసిన వ్యక్తులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని లేకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, రిపోర్టర్ మధు, టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు, నాయకులు నర్సింహులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎదుట్లలో భూభారతి రెవెన్యూ సదస్సు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు తాసిల్దార్ పాండు ఆర్ ఐ యాదయ్య సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు ఒక్కొక్క దరఖాస్తు దారని సమస్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తాసిల్దార్ వివరించారు గ్రామ కాంగ్రెస్ నాయకులు భూభారతి కార్యక్రమానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందికి సహకార అందించారు సదస్సులో 45 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ తెలిపారు.

## జాతీయ ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్



**అమరచింత, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కూలీలందరు సమైక్యమై పోరాటం చేయాల్సిందిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు టెంట్లు తప్పనిసరిగా వేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వేసవికాలంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సకాలంలో కూలీలకు పనిచేసిన దినాలకు వేతనాలను చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఉపాధి రోజు కూలి 600 రూపాయల ప్రకారం కూలీలకు చెల్లించాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలను కూలీలకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కూలీలకు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శంకర్, కూలీలు చంద్రమ్మ, అనంతమ్మ, అలివేలమ్మ, మోహన్, గోవిందు, హమ్మద్, పెంటన్న, గోపి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేర్లు దరఖాస్తు చేసుకోండి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా రెవెన్యూ యంత్రాంగం,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ కు సహాయకారిగా ఉండేందుకు ఆసక్తి గల లైసెన్స్ సర్వేయర్ లు మీ సేవ ద్వారా మే 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు పౌరుల భూ సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి (భూమి హక్కుల రికార్డు) చట్టం, 2025ను అమలులోకి తీసుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ కు సహాయ పడేందుకు రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. ఈ లైసెన్స్డ్ సర్వేయర్‌లకు శిక్షణ ఇచ్చి జిల్లాల్లో నియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ లైసెన్స్డ్ సర్వేయర్‌లకు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ద్వారా మే 26 నుండి జులై 26 వరకు శిక్షణ (50 పని దినాలు) నివ్వనున్నట్లు ఈ ప్రకటన లో తెలిపారు.

## మే 20న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి..!! - టి సాగర్

### - తెలంగాణ రైతు రాష్ట్ర కార్యదర్శి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి,మరియు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎమ్) రాష్ట్ర కన్వీనర్ టి సాగర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంగా సిఐటియు కార్యాలయంలో కార్మిక కర్షక సదస్సు జరిగింది. ఈ సదస్సు వ్యవస్థ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షుడిగా ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. మే 8 నుండి 15 వరకు జీపుజాతాలు, సైకిల్ మోటార్ ర్యాలీలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని ,మే 16 నుండి 19 వరకు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు కార్మికులు స్వాతంత్ర్యం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను వమ్ముచేస్తూ కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా4 కార్మిక కోడ్ లు రూపొందించబడినవి. కార్మికులకు 45వ లేబర్ సదస్సు సిఫారస్ మేరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. రైతాంగానికి మద్ధతు ధరను నిర్ణయించాలని, ఇది రైతులకు చట్టపరంగా దొరకాలని, దీనికి అనుగుణంగా వ్యవసాయోత్పత్తుల సేకరణ కొనసాగాలని ఎస్‌కెయం డిమాండ్ చేశారు. రైతుల రుణాలన్నీ మాఫీచేసి రుణ విమోచన చట్టం చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం పనిరోజులను 200 రోజులకు పెంచాలని, కూలి రోజుకు రూ.600 లకు పెంచాలని, వ్యవసాయ కార్మికులకు కనీస పెన్షన్‌ను రూ.10,000ల పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సమగ్ర రుణమాఫీ చేయాలని, ఆరు పంటలకు బోనస్ ఇవ్వాలని, నాలుగు గంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించాలని, రైతు భరోసా కౌలు రైతులతో సహా అర్హులైన అందరికీ పంటకు ఎకరానికి రూ.7,500 ఇవ్వాలని కౌలు రైతులకు రుణార్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు వడగళ్ల వాళ్లకు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, వరి కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థి, యువజన, మహిళ, ఆదివాసి, గిరిజన, మైనారిటీ, సామాజిక సంఘాలతో పాటు మేధావులు, విద్యావంతులు, రాజకీయ పార్టీలు ఈ సమ్మె, గ్రామీణ బందుకు సంపూర్ణ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం రైతుసంఘం జిల్లా అధ్య క్షులు అశోక్ జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా అధ్య క్షులు సౌభాగ్య క్షేత్రం సహాయకుల సంఘం నేత కాశీనాథ్ ప్రసంగించారు ఈ సదస్సులో ఆయ సంఘాల జిల్లా నాయకులు నరహరి శివకుమార్,బొమ్మన్ పాడ్ బాల్ రామ్,వగ్గుబాలప్ప రెడ్డిగాల్లా తిమ్మప్ప అర్పిల యూనియన్ నేత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న కార్మిక సమ్మెను విజయవంతం చేద్దాం...

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్...



**మక్తల్ మేజర్ న్యూస్ :** శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులకు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ను రద్దు చేయాలని కోరుతు ఈ నెల 20న జరిగే సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూ కూడా పాల్గొనబోతున్నట్లు మక్తల్ మండలంలోని పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ తిరుపతి కి గురువారం రోజు ఆశలు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ సిఐటియు జిల్లా సహకార దర్శి గోవిందరాజ్ మాట్లాడుతూ... ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం ,సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు.లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య సదుపాయాలు ప్రజలకు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకురాలు యశోద, అమ్మిన బేగం, ఇందిరా, అనిత, సుజాత,రాధిక, సావిత్రమ్మ, లక్ష్మి, మహేశ్వరి, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు ప్రజాపాలన సంస్కరణలు.. ఫిర్యాదులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి....

### - ఇంచార్జ్ లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ యాదయ్య...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పంచాయతీ సెక్రెటరీలు ప్రభుత్వ పాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి హాల్లో డాక్టర్ మర్రి చెన్న రెడ్డి మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున పంచాయతీ సెక్రెటరీలకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏ గ్రామమైన అభివృద్ధి సాధించడానికి పంచాయతీ సెక్రెటరీలది పంచాయతీ సెక్రెటరీలది కీలక పాత్ర ఉంటుందని గుర్తు చేశారు. గ్రామాలలో ఎన్నికైన సర్పంచులు కొందరు విద్యావంతులు మరికొందరు అక్షరాస్యత లేని వారు సైతం ఉంటారని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పంచాయతీ సెక్రెటరీకిల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. గ్రామ సభలు ఏ విధంగా నిర్వహించాలి, గ్రామ సభలో చర్చించాల్సిన అంశాలు ఏముంటాయి ప్రభుత్వ పాలనలో వచ్చే కొత్త కొత్త సంస్కరణలను గ్రామాల్లో అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉంటే ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు అన్నారు. అందుకే రెండు రోజుల పాటు నిర్వహించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ లు రిటైర్డు డి.పి.ఒ కృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ డా. హనుమంతు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## భారత సాయుధ దళాలకు పాదాభివందనాలు : జిల్లా యువనయకులు నర్సింహ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు జరిపి హిందువులను మాత్రమే చంపిన ఉగ్రవాదుల స్థావరాలపై భారత సాయుధ దళాలు ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను చంపి ప్రతీకారం తీసుకున్నందుకు భారత సైనికులందరికీ వివిధ క్షేత్రాల నాయకులు హెచ్.నర్సింహా, కృష్ణయ్య, రాఘవేంద్ర పాదాభివందనాలు తెలిపారు.ఆపరేషన్ సింధూర్ భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై మాత్రమే భారత సైనికులు దాడులు చేశారు అని పాకిస్తాన్ ప్రజలపై ఎటువంటి దాడులు చేయలేదని అన్నారు. పాకిస్తాన్ సైనికులతో పాకిస్తాన్ ప్రభుత్వం దేశ సరిహద్దులలో దాడులు జరిపించి అమాయక భారత పౌరులకు చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులకు కారణమైన పాకిస్తాన్‌కి భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దేశ కోసంవారంతా సర్వస్వం అర్పించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి వారందరూ ఎల్లవేళల మద్దతుగా నిలుస్తామని తెలిపారు.ఉగ్రవాదులు భారత దేశంలో శాంతికి భంగం కలిగించుటకు ముంబాయి, డిల్లీ, బెంగుళూర్, హైదరాబాద్ మరియు జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు చేస్తూ అమాయక ప్రజలును మరియు సైనికులను చంపుతున్నారు కావున పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలు మొత్తం ధ్వంసం చేసినప్పుడే ఇలాంటి దాడులు జరగవని అన్నారు. పహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన భారత అమర వీరులకు ఆపరేషన్ సింధూర్ ద్వారా నిజమైన నివాళులు అర్పించినందుకు దేశ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచ దేశాలు ఉగ్రవాదులను అంతమొందించుటకు భారత దేశానికి మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ ఎస్సీ పెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక.



శ్రీ రంగాపూర్ మండల పరిధిలోనీ జానంపేట గ్రామంలో శ్రీ రంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ ఆధ్వర్యంలో జానంపేట గ్రామ ఎస్సి పెడరేషన్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర ఎస్సి పెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్ పాల్గొన్నారు. జానంపేట గ్రామ ఎస్సి పెడరేషన్ అధ్యక్షులు గా ఈ రాఘవేంద్ర ని, ఉపాధ్యక్షులు గా ఈ విజయ్ ని, ప్రధాన కార్యదర్శి గా ఈ శివని, కార్యదర్శి గా ఈ చందుని, కోశాధికారిగా రపాగ మల్లేష్ ని నియమించి రాష్ట్ర ఎస్సి పెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్ మరియు జిల్లా ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న నియామక పత్రాలు ఇచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది. అదేవిదంగా శ్రీరంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ ఉపాధ్యక్షులు గా ఈరపాగ విజయ్ ని నియమించి, నియామక పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్, వనపర్తి జిల్లా ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న, శ్రీ రంగాపూర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఈరపాగ కవిత, శ్రీ రంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ కన్వీనర్ జె లక్ష్మణ్, మండల యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు కె చంద్రయ్య, పట్టణ కోశాధికారి జె రాముడు, పట్టణ యూత్ అధ్యక్షులు వంశీదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కావున ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: 9441947339 లకు సంప్రదించాలని సూచించారు.

## 20 న దేశ వ్యాప్త సమ్మె



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వము రైతు,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉప సంహరించు కోవాలని నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని 10 కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల ఫెడరేషన్లు,ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్లు తెలంగాణ రాష్ట్రం 2025 మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి అధ్యక్షతన భూత్పూర్ మండల కేంద్రంలో కెఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల సన్నాహక సదస్సు లో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ కోరారు. ఈ సందర్భంగా సమ్మె పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఖమర్ అలీ,జిల్లా నాయకులు, గారు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్ గౌడ్, నారాయణ,బండి చంద్రమ్మ, వెంకటయ్య, అంజమ్మ, కృష్ణయ్య, మాసగళ్ళ ఖాదరయ్య పాల్గొన్నారు.

## సెల్ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగింత




**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న సెల్ ఫోను సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు రేవల్లి మండలం కేశంపేట పాత తాండ కు చెందిన ఆంబోతు రాజు ఏప్రిల్ 5వ తేదీన గోపాలపేట లో సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించి బాధితులకి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన లక్కీ యూత్ అసోసియేషన్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గత నెల 25 నుండి జరుగుతున్న ఉచిత ఖో-ఖో వేసవి శిక్షణ శిబిరం కర్ని ఉన్నత పాఠశాల ఖో ఖో కోచ్, పిడి బి.రూప ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. ఈ ఉచిత ఖో-ఖో వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిరోజు 50 మంది బాల బాలికలు మెరుగైన శిక్షణ పొందుచున్నారు. ఖో ఖో శిక్షణ శిబిరాన్ని గుర్తించిన కర్ని గ్రామము లక్కీ యూత్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రీడాకారులకు, క్రీడాకారిణులకు పదివేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులను గురువారం క్రీడాకారులకు అందజేసి, వేసవి సెలవులలో కూడా బాలబాలికలకు ఖో ఖో క్రీడల్లో క్రీడా మెలకువలను నేర్పుతూ, మెరుగైన శిక్షణఇస్తున్న పాఠశాల పిడి బి.రూపను అభినందించారు. లక్కీ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి కర్ని పాఠశాలలో పిడి బి.రూప పనిచేస్తూ బాలబాలికలకు వివిధ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తూ, గ్రామీణ క్రీడా ఆణిముత్యాలను వెలికితీస్తూ, 30 మందిని రాష్ట్రస్థాయిలో, 6 మందిని జాతీయస్థాయిలో ఖో ఖో, సైక్లింగ్ , అథిలెట్టిక్స్ క్రీడలలో పంపి కర్ని కీర్తి ప్రతిష్టను పెంచారని వారు తెలుపుతూ, వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకొని, పిడి బి.రూప ద్వారా మంచి శిక్షణ పొంది , క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి, కర్ని గ్రామానికి పేరు తీసుకురావాలని వారు కోరుతూ, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు.పాఠశాల బాల బాలికలకు క్రీడా దుస్తుల అందజేసిన లక్కీ యూత్ అసోసియేషన్ సభ్యులకు పిడి బి.రూప కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి బి.రూప, కర్ని గ్రామ లక్కీ యూత్ అసోసియేషన్ సభ్యులు టి .లక్ష్మణ్, డి. మారుతి, బి. నరసింహ,ఆర్ఎంపి దత్తు, కె. రవి,నరసింహ,బి .రవి, బి. విష్ణు,జి. ప్రవీణ్, అశోక్, 50 మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జయ రాములు ను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు విద్యార్థి జయ రాములు హెచ్ఈసి సెకండియర్ గ్రూపులో ఏప్రిల్ 22 తారీఖున బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఫలితాలలో అత్యుత్తమ మార్కులు 823 సాధించి వనపర్తి జిల్లా స్థాయిలో హెచ్ ఈ సి గ్రూపులో రెండవ ర్యాంకర్ గా నిలిచి అందరి మనలను పొందడం జరిగింది. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులందరినీ పిలిచి కలెక్టర్ సామూహిక భవనం ఐ డి ఓ సి బిల్డింగ్ లో విద్యార్థులందరినీ ఘనంగా మెమెంటుతో మరియు ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నీటెడ్ మైండ్స్ అనే పుస్తకం విద్యార్థులకు ఇచ్చి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అందుకు కారణమైన అధ్యాపకులను కూడా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, ఏపీజే అబ్దుల్ కలాం పుస్తకం అందరు చదవాలని సూచించారు. మార్కులతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో సామాజిక స్పృహ అవగాహనతో, మీ భవిష్యత్ నిర్మాణం కోసం శాస్త్రీయమైన విజ్ఞానంతో చదవాలని, మంచి క్రమశిక్షణను అవలంబించుకోవాలని, మీ విజ్ఞానం, చదువు మీ జీవితాలకే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. టెక్నాలజీ రంగంలో అభివృద్ధిని సాధించాలని తెలిపారు. విద్యార్థులకు చదువుతో మంచి విజ్ఞానం అందించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని అధ్యాపకులకు సూచించడం జరిగింది. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు రాబోయే కాలంలో మరింత నిర్వహించుకుందామని మంచి ప్రతిభ పాటవాలు చాటాలని సూచించడం జరిగింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎర్ర అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు, తరగతి క్లాసులే కాకుండా, యాక్షన్ ప్లాన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశామని, చదువుతోపాటు, క్రీడారంగంలో ప్రోత్సహించడం జరిగిందని, అధ్యాపకులందరూ విద్యార్థుల పట్ల అంకితభావంతో చదువు చెప్పడం వల్ల ఈసారి గత సంవత్సర కంటే ఐదు శాతం ఎక్కువ ఉత్తీర్ణతను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఇంటర్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సపరేటు యాక్షన్ ప్లాన్ ఏర్పాటుచేసి రోజు క్లాసులు నిర్వహిస్తున్నామని, క్లాస్ లోకి రావడానికి వీలుకాని విద్యార్థులకు ఆన్లైన్లో అధ్యాపకులు క్లాసులు తీసుకుంటున్నారని డిఐఈఓ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది హెచ్ ఇ సి గ్రూప్ విద్యార్థి జయరాములను అభినందించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థులు వైష్ణవి,904 బైపీసీలో, సీ ఈ సి గ్రూపులో టి అంజలి 851, ఈ చామంతి 832, హెచ్ ఈ సి గ్రూప్ లో జయ రాములు 823 మార్కులు సాధించి, పెబ్బేరు మండలానికి, కళాశాలకు తల్లిదండ్రులకు అందరికీ ఆదర్శంగా నిలిచారని పెబ్బేరు కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య ఈ సందర్భంగా తెలియజేశారు. ఈనెల 22వ తారీఖున ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయని ఫెయిల్ అయిన విద్యార్థులకు, స్పెషల్ క్లాసులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## 150 కోట్లతో జంగంరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం

### - భూ సర్వే ప్రారంభించిన ఇరిగేషన్ అధికారులు



**నర్వ మేజర్ న్యూస్:** గత శాసనసభ ఎన్నికల సమయంలో నర్వ మండలంలోని రైతుల చిరకాల స్వప్నమైన జంగంరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో నెరవేరబోతున్న నర్వ మండల రైతుల సాగునీటి కష్టాలు. జంగంరెడ్డిపల్లి, పాతర్ చేడ్, ఉందెకోడ్, బుద్దగానితాండ, గాజులయ్య తాండ, కన్మనూర్,ఇతర గ్రామాల రైతులకు ఈ లిఫ్ట్ ద్వారా సాగునీరు అందివ్వడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషితో, మఖ్తల్ మండలంలోని భూత్పూర్ రిజర్వాయర్ నుంచి, నర్వ మండలంలోని జంగంరెడ్డిపల్లి వరకు గురువారం రోజు భూ సర్వే పనులు ప్రారంభించడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి పది సంవత్సరాలు కాలయాపన చేసి పట్టించుకోవడం మరిచిపోయారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదంతో రైతుల పంట పొలాలు సస్యశ్యామలం చేసే లక్ష్యంతో ఈ జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ సర్వే పనులను వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంటు అధికారుల మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఇరిగేషన్ ఇంజనీరింగ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఈ లిఫ్ట్ అందుబాటులోకి వస్తే దాదాపు మండలంలోని 7000 నుంచి 10000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. అదేవిధంగా వారం రోజుల లోపు ఈ సర్వే రిపోర్టు అందిస్తామని అధికారులు తెలిపారు. లిఫ్ట్ పనులు ప్రారంభించినందుకు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,ప్రజలు హర్షం వ్యక్తం చేసి,ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీరింగ్ ప్రతాప్ సింగ్, డి ఈ కాజ నయిముద్దీన్, ఏ ఈ సయ్యద్, సర్వీస్ సిబ్బంది, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులకు కృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, జగదీశ్వర్ రెడ్డి, అజయ్ కుమార్, శివకుమార్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పత్రికల పై దాడి.. ప్రజాస్వామ్యం పై దాడి

### - సాక్షి ఎడిటర్ లిధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి ని ఖండిద్దాం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సాక్షి ఎడిటర్ ఇంటి పై ఏపీ పోలీసుల దాడి నీ నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన పత్రికల పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని సీనియర్ జర్నలిస్టులు అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం సాయంత్రం జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు కంది కొండ మోహన్, పరిపూర్ణం, అహ్మదుల్లా ఖాన్,శేఖరా చారి, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ పాదం వెంకటేష్, సిపిఎం నాయకులు పోదిల రామయ్య లు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై కక్ష సాధింపుగా పోలీసులతో దాడి చేయించిందని వారు ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించే చర్యలకు పాల్పడితే జర్నలిస్టు కుటుంబం సహించే పరిస్థితి లేదని వారు హెచ్చరించారు. పత్రికలు ఏవైనా తాము జర్నలిస్టుగా వేరువేరు పత్రికలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ఏ ప్రభుత్వాలు పూనుకున్న ఎదిరించి పోరాడుతామని హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలని రాజకీయ కక్షలకు పత్రికలను భాగస్వాములను చేయడం తగదని వారన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై మరోమారు ఇలాంటి ఘటనలకు పాల్పడితే జర్నలిస్టు సంఘాలుగా ఉద్యమాలకు తెరతీస్తామని హెచ్చరించారు. మరొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారన్నారు.కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రా నిక్ మీడియా జర్నలిస్టులు రాం లక్ష్మణ్, బాలస్వామి, రాజేష్ గౌడ్, దర్వేశ్, కొండకింది మాధవరెడ్డి, ఏటిగడ్డ వెంకటేష్, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, సత్యం, ప్రసాద్, వినయ్ గౌడ్, శ్రీశైలం, సైదులు, పరమేష్, శ్యామ్, దస్తగిరి, విజయ్, సాదిక్, సునిగిరి సురేష్,మహమూద్, టీ.ప్రదీప్ మహమ్మద్ రహీం, వెంకటేష్, టీవీ 5 సత్యం, రియాజ్, మహమ్మద్ సమీర్, విఠల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలు విద్యార్థుల వినోదం,విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి తోడ్పడతాయి

### - డిఇఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ విద్యా యేతర నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం తెల్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతుల శిబిరాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, డ్యాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్, పెయింటింగ్స్ మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అంశాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 29 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి శిబిరాల్లో విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని డీఈఓ పరిశీలించారు.

## తాగునీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట వెంకటాపురం లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయంలో భక్తుల సహకారంతో నూతనంగా నిర్మాణం చేసిన తాగునీటి బోరు ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా స్విచ్ బోర్డ్ ఆన్ చేసి నీటిని విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో చెట్లను పూల మొక్కలను ఏర్పాటు చేసేవిధంగా ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. భక్తులకు సౌకర్యానికి తాగునీటి బోరు ను కోసం సహకరించిన వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు ఉరుకుంద చంద్రశేఖర్ వెంకన్న గౌడ్, గోపి గోపాల్ రెడ్డి, జిందప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భూభారతి నూతన రెవెన్యూ చట్టం (గ్రామ రెవెన్యూ సదస్సు ) మహబూబ్ నగర్ జిల్లా మూసా పేట్ మండలం పైలెట్ ప్రాజెక్టు మండలంలో గురువారం కొమిరెడ్డి పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో నందిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. స్థానిక భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తు స్వీకరించి తగిన సూచనలు సలహాలు సలహాలు అంద చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ రాజు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రాబోయే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉత్తమ విద్యా బోధన చేయాలి

### - పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 29వ స్థానం ఉండటంపై ఉపాధ్యాయుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 29వ స్థానం పొందటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ మండిపడ్డారు. ఉత్తీర్ణతలో వెనుకబడ్డ ఉపాధ్యాయులను పిలిపించి శిక్షణ కార్యక్రమం చేపట్టాల్సిందిగా విద్యా అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం 9వ తరగతిలో గణితంలో వెనుకబడి ఉన్న విద్యార్థుల జాబితా సేకరించి జూన్ 12 నుంచి నెల రోజులపాటు ప్రత్యేక తరగతుల నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే 10 వ తరగతి వార్షిక పరీక్షల్లో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలు లేదని, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తగిన రీతిలో బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు ఫెయిల్ అయితే సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఎ.సి.జి. గణేష్, మండల విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**గండీడ్ మేజర్ న్యూస్:** మహిళలకు అండగా వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేస్తూ వారి అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు. గండీడ్ మండల కేంద్రం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీనివాస రైస్ మిల్ ను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. రైస్ మిల్ యజమానులు అయిన శ్రీనివాస్ రెడ్డి,కిరణ్ లను అభినందించారు.గండీడ్ మండల కేంద్రానికి చెందిన వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర్ రావు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం.నారాయణ, ఎమ్మార్వో నాగలక్ష్మి,డిప్యూటీ ఎమ్మార్వో మాధవి,మాజీ ఎంపీపీ శాంతి, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,బాలవర్ధన్ రెడ్డి,వెంకన్న గౌడ్,ఆశన్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల మేజర్ న్యూస్:** గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. తదనంతరం ఆరగిద్ద గ్రామంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న చెక్ డ్యామ్ ను,నాణ్యత ప్రమాణాలు,పనుల పురోగతిని సమీక్షించారు. పనులు వేగంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ%శీ%లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై, పనుల పర్యవేక్షణ,సమాచారం నమోదు, రైతులకు అందాల్సిన సేవలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

## ఇసుక అనుమతులను ఆపడానికి ఏ విధమైన అధికారం లేదు

### - తాహసిల్దార్ మిడ్జిల్ పులి రాజు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో గురువారం జరిగిన పత్రిక విలేకరుల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో స్థానిక తహసిల్దార్ పులి రాజు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో పట్టా భూముల్లో ప్రభుత్వం వారు ఇసుక తవ్వకాలకు పర్మిషన్ ఇచ్చి ఉన్నారు . ఏ విధమైన ఇసుక దుందుభి వాగు నుండి తవ్వడం లేదు. అలాగే ప్రస్తుతం ఉన్న రహదారి గత పది 12 ఏళ్ల పైబడి రహదారి నిర్మితమై ఉంది. ఆ రహదారి గుండా బండ్లు పోవుచున్నవి . ఆ రహదారికి ఇస్ మెన్ రైట్స్ కలవు. ఏ ఒక్కరు కూడా దాన్ని కాదనడానికి వీలు లేదు. అదేవిధంగా అందరు రైతులు కూడా ఆ దారిని ఉపయోగించుకోవాల్సిందిగా కోరడమైనది. కొత్తపల్లి పట్టా భూములకు సంబంధించి ఇసుక పర్మిషన్లకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే పై అధికారులు సంప్రదించవలెను. మిడ్జిల్ మండల తహసిల్దార్ గా ఇసుక అనుమతులను ఆపడానికి ఏ విధమైన అధికారం లేదు అని సమావేశంలో తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757